**Namaste Telangana**

# ఎస్సీ గురుకులాల్లో 775 పోస్టుల భర్తీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే సర్కారు కొలువులు పెరుగుతాయని నిరుద్యోగులు ఆశించిన ప్రకారమే రాష్ట్ర సర్కారు వరాలు కురిపిస్తున్నది. ఎస్సీ గురుకులాల్లో అధిక సంఖ్యలో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలపై దృష్టి సారించింది. అందులో భాగంగానే ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ గురుకులాల్లో పనిచేసేందుకు బోధన, బోధనేతర సిబ్బంది నియామకానికి అనుమతిస్తూ ఆర్థిక శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో 657 రెగ్యులర్, 118 ఔట్ సోర్సింగ్ పోస్టులు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. ఇందులో ప్రధానంగా బీచుపల్లి, మానుకొండూరు, ఆలంపూర్ బాలుర రెసిడెన్షియల్ స్కూళ్లు, చెన్నూర్, వర్ధన్నపేట, ధనవాయిగూడెం, కుల్చారం, గోపాల్‌పేట, దోమకొండ, గచ్చిబౌలి బాలికల రెసిడెన్షియల్ స్కూళ్లు, రాయ్‌కోట్ బాలికల రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్, ఐదోతరగతి వరకు అప్‌గ్రేడ్ చేసిన 108 విద్యా సంస్థల్లో పనిచేసేందుకు టీజీటీ పోస్టులు భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది.

# సాంఘిక సంక్షేమ గురుకులాలకు 775 పోస్టులు

► మొదటి పేజీ తరువాయి

భర్తీ చేసే పోస్టులు. పోస్టులు, పేస్కేల్ వివరాలను ఉత్తర్వుల్లో పొందుపరిచారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రాబోతున్న 10 గురుకుల పాఠశాలలతో పాటు కరీంనగర్‌లో ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్, రాయ్‌కోట్‌లోని రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈ పోస్టులను భర్తీ చేస్తారు. కాగా, ఈ గురుకుల పాఠశాలలు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ నేతృత్వంలో పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**కొత్తగా ప్రారంభమయ్యే గురుకులాలు:** బెల్లంపల్లి(బి), మానకొండూరు(బి), ఆలంపూర్(బి), చెన్నూరు(జి), వర్ధన్నపేట(బి), దానవాయిగూడెం(జి), కుల్కారం(జి), గోపాలపేట(జి), దోమకొండ(జి), గచ్చిబౌలి(జి)

**గురుకుల పోస్టులు:** ప్రిన్సిపాల్-10, పీజీటీలు-90, టీజీటీలు-90, పీఈటీ-20, లైబ్రేరియన్-10, స్టాఫ్ నర్స్-10, క్రాఫ్ట్ టీచర్-10, ఆర్ట్/మ్యూజిక్ టీచర్-10, సూపరింటెండెంట్-10, సీనియర్ అసిస్టెంట్-10, వార్డెన్-10.

## రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్(జి), రాయ్‌కోట్

**పోస్టులు:** ప్రిన్సిపాల్ గ్రేడ్ 2-1, ఫిజికల్ డైరెక్టర్ గ్రేడ్ 1-1, పీజీటీలు-5, టీజీటీలు-3, పీఈటీ-1, లైబ్రేరియన్-1, స్టాఫ్ నర్స్-1, సూపరింటెండెంట్-1, సీనియర్ అసిస్టెంట్-1, వార్డెన్-1.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్(సీఈవో), కరీంనగర్

**పోస్టులు:** ప్రిన్సిపాల్ గ్రేడ్ 1-1, జూనియర్ లెక్చరర్-19, పీజీటీలు-9, టీజీటీలు-1, పీడీ-1, పీఈటీ-1, లైబ్రేరియన్-1, స్టాఫ్ నర్స్-1, సూపరింటెండెంట్-1, సీనియర్ అసిస్టెంట్-1, వార్డెన్-1.

## 108 అప్‌గ్రేడెడ్ స్కూళ్ల కోసం టీజీటీ పోస్టులు-324.

ఇవి కాక 10 గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించే పోస్టులు: జూనియర్ అసిస్టెంట్/డేటాఎంట్రీ ఆపరేటర్-20, ప్లంబర్ కమ్ ఎలక్ట్రీషియన్-10, రికార్డు అసిస్టెంట్-10, ఆఫీస్ సబార్డినేట్-40.

రాయ్‌కోట్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్‌లో జూనియర్ అసిస్టెంట్ మొదలుకుని 13 కేటగిరీల్లో 29 పోస్టులు, కరీంనగర్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ కోసం 4 కేటగిరీల్లో 9 పోస్టులను మంజూరు చేశారు.